రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



# ఇళ్ల స్థలాలు లేని వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

### గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం

**వికారాబాద్, నవంబర్ 13, ప్రభాతవార్త :** స్వంత స్థలాలు లేని అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ు కేటాయించేందకు చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మంది రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, డబుల్ బెడ్‌రూమ్ ల కేటాయింపు తదితర అంశాలపై ఎంపీడీవో, మున్సిపల్ కమి షనర్లు, హౌసింగ్ ఇంజనీయర్లు, విద్యుత్తు శాఖ అధికారులతో గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం



మాట్లాడుతున్న గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం

మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతి ఒక్కరికి ఇళ్లు కలిగి ఉండడం ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమన్నారు. జిల్లాలో 12 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినప్పటికీ, లబ్ధిదారుల్లో గృహ నిర్మాణానికి ఖర్చు ఎక్కువ అవుతుందనే భయంతో ప నులు మొదలు పెట్టడం లేదని తెలు పుతూ, తక్కువ ఖర్చులో ఇంటి నిర్మాణం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆయన అధికా రులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యి, ఇల్లు నిర్మాణానికి స్తోమతలేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఇందిరమ్మ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని ఇళ్లు నిర్మించు కునేలా అధికారులు చొరవ చూపాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ పూర్తయిన, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ లను స్వంత స్థలం లేని అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ కాని వాటికి పనులు మొదల య్యేలా అధికారులు ప్రత్యేక

మిగతా 2లో

# అదురులేదు బెదురు లేదు





### ముడుపులు ముడితేనే ఫైల్ క్లియరెన్స్
### నిర్మాణాలకు అనుమతుల కోసం కాళ్లరిగేలా తిరగాల్సిందే
### జిల్లాలోని మున్సిపాల్టీలలో బాధితుల గగ్గోలు
### ఎసిబి దాడులకూ భయపడని లంచావతారులు
### తాజాగా ఆధిపట్ల మునిసిపాలిటీలో అడ్డంగా దొరికిన అక్రమార్కులు
### ఇంటికి అనుమతి కోసం రూ.లక్షన్నర డిమాండ్
### మొదటి విడతగా రూ.75 వేల సమర్పణకు ఒప్పందం
### పథకం ప్రకారం వలేసి పట్టుకున్న ఎసిబి అధికారులు

**రంగారెడ్డి అర్బన్, నవంబరు 13, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలో మరో అవినీతి తిమింగలం ఎసిబి వలకు చిక్కింది. ఈ సంఘటన ఇంబ్రహీంపట్నం మండలంలోని ఆధిపట్ల మునిసిపాలిటీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మునిసిపాలిటి పరిధిలోని 400 గజాల ఫ్లాట్‌లో ఇంటి నిర్మాణం అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అనుమతులు ఇవ్వాలి అంటే లక్ష యాభై వేల రూపాయలు తమకు సమర్పించుకోవాల్సి వస్తుందని టౌన్ ప్లానింగ్ అధికారి వర ప్రసాద్, అసిస్టెంట్ వంశీకృష్ణ డిమాండ్ చేశారు. మొదటి విడుతలో 75 వేల రూపాయలు ఇస్తానని సంబంధిత దరఖాస్తుదారుడు చెప్పడంతో అందుకు అధికారులు అంగీకరించారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న మున్సిపాల్టీలో అవినీతి జలగల ఆటకట్టించటానికి సదరు దరఖాస్తుదారుడు ఎసిబి ఆశ్రయించారు. పథకం ప్రకారం.. ఎసిబి అధికారులు అక్రమార్కులిద్దరినీ వలవేసి అదుపులోకి తీసుకున్నారు. ఒక్క ఇబ్రహీంపట్నంలోనే కాదు.. జిల్లాలో ఏ మున్సిపాల్టీలో చూసినా ఇలాంటి లంచావతారులు కనిపిస్తూనే ఉన్నారు. తరచు ఎసిబి దాడులు జరుగుతున్నా నదురు బెదురు కనిపించటంలేదు.

**లంచావతారుల చిట్టా ఇలా..**

నార్సింగి టీపీఓ మణిహారిక ఎల్‌ఆర్‌ఎస్ క్లియరెన్సు రూ.10 లక్షలు డిమాండ్ చేసి, రూ.నాలుగు లక్షలు తీసుకుంటూ అడ్డంగా దొరికింది. మణికొండ మున్సిపల్ పరిధిలోని జలమండలి మేనేజర్ స్ఫూర్తిరెడ్డి నల్లా కనెక్షన్కు రూ.30 వేలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడింది. రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఓ అక్రమ నిర్మాణానికి ఇంటి నంబర్ ఇచ్చేందుకు రూ.2 లక్షలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. బడంగ్‌పేట్ టీపీఓ (సోషల్ మీడియాలో హల్ చల్ చేసిన బుల్లెట్ బండి పెళ్లికొడుకు) ఆకుల అశోక్ దేవేంద్రరెడ్డి అనే వ్యక్తి నుంచి రూ.30 వేలు

మిగతా 2లో



టౌన్ ప్లానింగ్ అధికారి, అసిస్టెంట్ అరెస్ట్



డంపింగ్‌యార్డు ప్రతిపాదనను విరమించుకోవాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

## అక్కడ డంపింగ్‌యార్డు పెడితే ఆత్మహత్యలు చేసుకుంటాం

### బొమ్మరాసిపేట్ రైతుల ఆందోళన
### భూగర్భ జలాలు కలుషితం అవుతాయని గగ్గోలు

2



సమీక్షిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## చాలాకాలంగా నిధులు లేక మరమ్మతులు చేయలేకపోయాం

2

### ఇప్పుడా పరిస్థితి లేదు- తాండూరు నియోజకవర్గంలో రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు - మార్చికల్లా కొత్త రోడ్లు ఉపయోగంలోకి రావాలి - జుంటుపల్లి, కోటపల్లి ప్రాజెక్టులనూ తీర్చిదిద్దాలి
### శివసాగర్ ప్రాజెక్టు పూర్తి చేస్తాం - చివరి ఆయకట్టుకూ నీరు అందించాలి- వేగవంతంగా పెండింగ్ పనులు పూర్తి రోడ్లు, నీటిపారుదలపై ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సమీక్ష

## ఏడాదిలోపు బీజాపూర్ రోడ్డు పూర్తి చేయిస్తా

### మన్నెగూడ వద్ద రోడ్డు విస్తరణ పనుల ట్రయల్‌రన్
### ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి

2




# పంచాయతీ వార్‌కు వెళ్దామా?

### అధిష్టానం నుంచి కాంగ్రెస్ ముఖ్యనేతలకు సందేశం

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేసింది. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్నికల నోటిఫికేషన్ జారీ కావచ్చని ఊహాగానాలు వస్తున్నాయి. బిసి రిజర్వేషన్లపై అభ్యంతరాలు వచ్చినందున జడ్‌పి, మండల పరిషత్ ఎన్నికలు వాయిదా పడిన సంగతి తెలిసిందే. రాజకీయ పార్టీల గుర్తులు లేకుండా సాగే పంచాయతీ ఎన్నికలకు అధికార కాంగ్రెస్ నేతలను సమాయత్తం చేస్తున్నారు. వార్ షురూ చేస్తే ఎలా ఉంటుందంటూ ముఖ్య నేతలకు అధిష్టానం నుంచి ముఖ్యనేతలకు స్పష్టమైన సందేశం అందినట్లు తెలుస్తోంది. రెండేళ్ల క్రితమే సర్పంచ్‌ల పదవి కాలం ముగిసినా ఎన్నికలకు అనేక అవాంతరాలు ఎదురైనాయి. 2023లో శాసనసభ ఎన్నికలు, 2024లో పార్లమెంటు ఎన్నికలు జరిగాయి. తదనంతరం రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల జోలికి వెళ్లలేదు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి గాడిలో పడిన నేపథ్యంలో ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. చివరకు బిసి రిజర్వేషన్ల ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందంటూ కోర్టు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో మార్చి, ఏప్రిల్ వరకు జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపించడం లేదు.

జిల్లాలో 594 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందుకోసం 5,058 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు. తాండూరు, పరిగి, వికారాబాద్, కొడంగల్ నియోజకవర్గాల పరిధిలోని 20 రెవెన్యూ మండలాలు ఉన్నాయి. మొత్తం 6,98,478 మంది ఓటర్లలో 3,54,790 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 3,43672 మంది పురుషులు ఉండగా మహిళా ఓటర్లు 11 వేల మంది ఎక్కువగా ఉండటం విశేషం. గడచిన సర్పంచ్ ఎన్నికల నాటికే గిరిజన తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. ఇంకా మారుమూల గిరిజన తండాల్లో జనాభా చాలా తక్కువగా ఉండటం వల్ల అవి అనుబంధ గ్రామాలుగా కొనసాగుతున్నాయి.

రెండేళ్లుగా గ్రామాల్లో అభివృద్ధి పడకేసింది. సర్పంచ్‌లు లేని కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అనుకు న్నంత నిధులు మంజూరు కావడం లేదు. అరకొరగా వచ్చే నిధులతో సిబ్బంది జీతాలు, విద్యుత్ బిల్లుల చెల్లింపులకే సరిపోతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామాల్లో కనీసన మౌలిక సమస్యలు కూడా పరిష్కారం కావటంలేదు. గతంలో తాము చేపట్టిన పలు

మిగతా 2లో

**జూబ్లీ ఫలితాల తర్వాత నోటిఫికేషన్?**

**రెండేళ్లుగా స్థానిక సంస్థల ఎన్నికలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం**

**ఇప్పుడిప్పుడే గాడిలో పడుతున్న అభివృద్ధి**

**బిసి రిజర్వేషన్ల అభ్యంతరాలతో జడ్పీ, మండల పరిషత్ ఎన్నికలకు బ్రేక్**

**మార్చి, ఏప్రిల్ వరకు నో ఛాన్స్?**

**ఈ లోపు పంచాయతీ వార్‌కు ప్రభుత్వం సమాయత్తం**

**జిల్లాలో 5,058 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు**

**రెండేళ్లుగా గ్రామాల్లో పడకేసిన అభివృద్ధి**

**కనీస అసవరాలకూ చేతులెత్తేస్తున్న కార్యదర్శులు**

**తాజా మాజీ సర్పంచులకు రూ. 25 కోట్లకు పైగా బకాయిలు**



## గుడ్డుతో పాటు ఫిష్

### సర్కారు బడుల విద్యార్థులకు మరింత ఊతం
### ప్రభుత్వ ప్రకటనతో తల్లిదండ్రుల హర్షం

**నందిగామ, నవంబరు 13, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో గుడ్డుతో పాటు ఫిష్ (చేప) పెట్టాలని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించడం పట్ల అటు విద్యార్థులు, ఇటు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. మంత్రి తీపి కబురుతో వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశాలు పెరుగుతాయని, గ్రామీణ ప్రాంతాల్లో చెరువులపై ఆధారపడి జీవించే ఎంతోమంది మత్స్య కార్మికులు ఉపాధి పొందుతారని మేధావులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డిగారి హయాంలో చదువులకు, ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లకు గ్రామీణ జనం జేజేలు పలుకుతున్నారు.



బండారి శతకంను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## సమాజాన్ని చైతన్యపరచే పద్యాలు స్ఫూర్తి దాయకం

2

2



లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న స్పీకర్ ప్రసాద్

### కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని
## ప్రజల్లోకి తీసుకెళ్లాలి

# తెల్లబంగారానికి కొర్రీలు

**రంగారెడ్డి అర్బన్, నవంబరు 13, ప్రభాతవార్త :** పత్తి పంటను తేమ శాతం ఆధారంగా మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కొర్రీలతో రైతులను ఇబ్బంది పెడుతోంది. పత్తి చేతికొచ్చే వేళ వర్షాలతో దిగుబడి తగ్గగా.. చేతికి అందిన పత్తి సైతం రంగు మారింది. దీంతో ఇటు ప్రైవేట్, అటు సిసిఐ కేంద్రాలకు వెళ్లినా మద్దతు ధర లభించట్లేదు. తేమ శాతం 12 నుంచి మరింత పెంచాలన్న రైతుల డిమాండ్‌ను సిసిఐ పెడచెవిన పెట్టడం, కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ తప్పనిసరి కావడం రైతులపాలిట శాపంగా మారింది. దీనికితోడు గతంలో ఎకరాకు 12క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసిన సిసిఐ.. ప్రస్తుతం ఎకరాకు 7 క్వింటాళ్లకే కొనుగోళ్లను పరిమితం చేయడంతో రైతుల కష్టాలు రెట్టింపయ్యాయి.

మొదటి తీత పత్తిని రైతులు ప్రైవేట్ వ్యాపారులకే విక్రయించగా తేమ శాతం, ఇతర సాకులతో తక్కువ ధరే చెల్లించారు. ఆపై క్వింటాకు రూ.8,110 మద్దతు ధరతో సిసిఐ రాష్ట్రంలో అక్టోబరు 27 నుంచి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. ఇప్పటివరకు 9 కేంద్రాలు ప్రారంభమవగా నిబంధనల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తోంది. తేమ 8శాతం నుంచి 12 శాతంలోపు ఉంటేనే కొంటామని సిసిఐ చెబుతోంది. ఈ కారణంగా కొందరికే అవకాశం లభిస్తుండగా రవాణా ఖర్చులు భరించి జిన్నింగ్ మిల్లులకు పత్తి తీసుకెళ్లిన వారు అక్కడే ఆరబెట్టుకోవాల్సి వస్తోంది. తుపాను ప్రభావం, చలికాలం వల్ల 15-20 శాతం తేమ ఉంటుంది. అయినా తేమ శాతం ఉన్నా కొనాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాసిన విషయం తెలిసిందే.

**గుదిబండలా యాప్..**

సిసిఐ కేంద్రాల్లో పత్తి విక్రయించాలనుకునే రైతులు తప్పని సరిగా కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి. ఈ విషయమై విస్తృత ప్రచారం లేక నేరుగా వెళ్లి అవస్థలు పడుతున్నారు. అలాగే రైతు ఫోన్ నంబర్ మారినా,

మిగతా 2లో

**పత్తి రైతులకు వరుస షాకులిస్తున్న సిసిఐ**

**కొనుగోళ్లలో 7 క్వింటాళ్లకే పరిమితం**

**12 శాతానికి మించి తేమ ఉంటే తిరస్కారం**

**శీతాకాలం కారణంగా 15-20 శాతంతో పత్తి దిగుబడులు**

**తిరిగి తీసుకెళ్లలేక ప్రైవేట్ వ్యాపారులకు విక్రయం**



సిసిఐ తిరత్కరించడంతో చేసేమార్గంలేక పత్తి దిగుబడుల వాహనాలను రోడ్డు పక్కన నిలేపిసిన దృశ్యం



గురువారం ఉదయం 11 గంటలు అయినా కార్యాలయానికి తాళం తీయని దృశ్యం

# ఇదేనా వ్యవ'సాయం' ?

### 11 అవుతున్నా పత్తాలేరేం?- వ్యవసాయ శాఖ సిబ్బంది కోసం పడిగాపులు
### మండల రైతుల ఆవేదన- ఉన్నతాధికారులు దృష్టిపెట్టాలని డిమాండ్

**కేశంపేట, నవంబరు 13, ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో 11:00 అయినా కూడా అధికారులు ఎవరూ లేరని ఈ మధ్య కురిసిన అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులు నష్టపరిహారాలకు సంబంధించిన వాటి వివరాల గురించి తెలుసుకోవడానికి కార్యాలయానికి వచ్చి ఎదురుచూపులు చూస్తున్నారని భారతీయ జనతా పార్టీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి అన్నారు. వ్యవసాయ కార్యాలయం దగ్గరికి వెళ్లడంతో అక్కడ కార్యాలయం తెరవకపోవడంతో వ్యవసాయ అధికారికి ఫోన్ చేయగా సరియైన సమాధానం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటలనుండి అక్కడే మండల చుట్టుపక్క

మిగతా 2లో

## అక్కడ డంపింగ్‌యార్డు పెడితే
# ఆత్మహత్యలు చేసుకుంటాం

**బొమ్మరాసిపేట్ రైతుల ఆందోళన**

**భూగర్భ జలాలు కలుషితం అవుతాయని గగ్గోలు**

**శామీర్‌పేట, నవంబరు 13, ప్రభాతవార్త :** బొమ్మరాసిపేట్ గ్రామంలో డంపింగ్ యార్డును ప్రభుత్వం ఏర్పాటు చేయకుండ చూడాలని, డంపింగ్‌యార్డు ప్రతిపాదనను విరమించుకోవాలని మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు (కాంగ్రెస్)కు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌తో కలిసి బొమ్మరాసిపేట్ గ్రామ రైతులు,పలువురు నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామాన్ని మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు సందర్శించారు. అయితే తూంకుంట మున్సిపాల్టీ కోసం బొమ్మరాసిపేట్ గ్రామ పరిధిలో డంపింగ్‌యార్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్‌కు పంపారని, దీనిని ఏర్పాటు చేస్తే పంట పొలాలు దెబ్బతింటాయని, భూగర్భజలాలు కలుషితం అవుతాయని, చెత్త డంపింగ్ చేస్తే దుర్వాసనతో ఉండలేమని ప్రజలు కూడ రోగాలు బారిన పడుతారని వెంటనే డంపింగ్‌యార్డు ఏర్పాటును ప్రతిపాదనలు కలెక్టర్ విరమించుకునేలా తగు చర్యలు తీసుకోవాలిని పలువురు రైతులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావుకు వినతిపత్రం అందజేసి మొరపెట్టుకున్నారు. దీనికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు స్పందిస్తూ వెంటనే మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరితో ఫోన్‌లో మాట్లాడినట్లు బొమ్మరాసిపేట్‌లో డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయవద్దని చేస్తే మాత్రం రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని డంపింగ్‌యార్డు ప్రతిపాదనను విరమించుకోవాలని ఏర్పాటు చేయవద్దని జిల్లా కలెక్టర్‌కు స్పష్టంగా తెలిపినట్లు గ్రామ రైతులు తెలిపారు. దీనికి జిల్లా కలెక్టర్ సానుకూలంగ స్పందించారని ప్రతిపాదనను నిలిపివేస్తారని, డంపింగ్‌యార్డు విరమించుకుంటారన్న ఆశాభావాన్ని రైతులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, బొమ్మరాసిపేట్ గ్రామ రైతులు సింగిరెడ్డి సాయిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, రైతులు అయ్యన్నగారి లక్ష్మారెడ్డి, ఎం.భాస్కర్‌రెడ్డి, కావలి బాలయ్య, రాచకొండ గోపాల్, నర్ర బుచ్చిరెడ్డి, ఎర్ర దేవేందర్,కె.మహేందర్‌రెడ్డి,గొల్ల పర్వతాలు,గొల్ల శ్రీనివాస్, గ్రామ మహిళలు బ్యాగరి పద్మ, బ్యాగరి మంగమ్మ, పంబలి లక్ష్మమ్మ, ఎర్ర ముత్తమ్మ, ములుగు యాదమ్మ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



తనిఖీ చేస్తున్న బాంబు డిటెక్టివ్, డాగ్ స్క్వాడ్ బృందం

## జాతరలో బాంబ్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు

**ధారూరు, నవంబర్ 13 ప్రభాతవార్త:** ధారూర్ మండల పరిధిలోని ధారూర్ స్టేషన్ దోర్నాల గ్రామాల మధ్య ఉన్న మెథడిస్ట్ క్రిస్టియన్ చర్చిలో ఈ నెల 16వ తేదీ వరకు జరుగ నున్న జాతరకు వచ్చే భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బుధవారం జిల్లా బాంబ్ డిటెక్టివ్, డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్ టీమ్ అధికారులు జాతర ప్రాంగణంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి భద్రత ు పటిష్టం చేయడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు.. అ నుమానస్పద వ్యక్తులు కనిపిస్తే 100కి కాల్ చేయాలని కోరారు.

### పంచాయతీ వార్‌కు వెళదామా?

(మొదటి పేజీ తరువాయి)

పనులకు ఇంకా బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నా యని తాజా మాజీ సర్పంచ్‌లు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ నిధులు వస్తాయన్న నమ్మ కంతో మోటార్ల రిపేర్లు, విద్యుత్ దీపాల ఏర్పా టు వంటి నిర్వహణ చేపట్టారు. ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.లక్ష నుంచి ఐదారు లక్షల రూపాయల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నా యని చెబుతున్నారు. అవి తమ చేతికి వస్తాయో లేదోనని మాజీ సర్పంచ్‌లు పెదవి విరు స్తున్నారు.

### ఇదేనా వ్యవ'సాయం'

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాల రైతులు వేచి చేస్తున్నానని చెప్పినా కూడా వ్యవసాయ అధికారిని శిరీష మాట్లాడే వ్యవహార శైలి సరిగా లేదని మాట్లాడే తీరును మార్చుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుందనే సమాచారం తెలుసుకొని మండలంలోని ఎంత మంది రైతులకు పంట నష్టం జరిగిందో చెప్పాలని అన్నారు. ఆమె రైతులకు సమాధానం చెప్పే విధానాన్ని మార్చుకోవాలని నరేందర్ రెడ్డి అన్నారు.



## మద్దతు ధర ప్రకారమే ధాన్యం కొనుగోలు

**పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**పరిగి నవంబర్ 13 ప్రభాతవార్త :** రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారమే కొనుగోలు చేస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు.. గురువారం వికారాబాద్ జిల్లా ,పరిగి పట్టణంలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.. పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, సహకార సంఘం ద్వారా వరి కొనుగోలు కేంద్రాలను పరిగి ఎమ్మెల్య, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ధాన్యం బస్తాలను తూకం వేసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారమే కొనుగోలు జరుగుతుందని హామీ ఇచ్చారు.అనంతరం కళ్యాణ లక్ష్మీ ్మ లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

**అప్పా మన్నెగూడ రోడ్డు పనుల పరిశీలన**

కొన్నేళ్లుగా అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు నిర్మాణం ఎప్పుడోనని ఎదురుచూస్తున్న ప్రజలయొక్క సౌకర్యార్థం రోడ్డును ఏడాదిలోపు పూర్తయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు.. జాతీయ రహదారి విస్తరణ పనులకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులను ఇచ్చిందని, శరవేగంగా రోడ్డు నిర్మాణం పూర్తయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పరిగి ఎమ్మెల్యే, వికారాబాద్ జిల్లా డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఒక సంవత్సరంలోపు జాతీయ రహదారి నిర్మాణాన్ని పూర్తి చేసి తీరుతామని, జాతీయ రహదారి విస్తరణ పనులను గురువారం ఆయన సమీక్షి ంచారు... ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంపై పర్యావరణ ప్రేమికులు గ్రీన్ ట్రిబ్యునల్‌లో వేసిన కేసును విరమించుకో వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా జోక్యం చేసుకుని, ఆ బాధ్యతను తనపై ఉంచారన్నారు.. అక్టోబర్ 31న గ్రీన్ ట్రిబ్యునల్ స్టే ఎత్తివేయడంతో వెంటనే రహదారి పనులను పునఃప్రారంభించామని తెలిపారు.. ఎప్పటికప్పుడు ఎన్.హెచ్. అధికారులతో, స్థానిక అధికారులతో మాట్లాడి పనులను వేగవంతం చేయడానికి ఒత్తిడి తీసుకొచ్చానని, ప్రస్తుతం అధికారులు నాలుగు బృందాలను ఏర్పాటు చేసి, రహదారి పనులు నిరంతరాయంగా ఛేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెగా ఇంజనీరింగ్ జనరల్ మేనేజర్ సురేష్, సీనియర్ మేనేజర్ సూర్య వంశీ, మేనేజర్ రాజేందర్ రెడ్డి, సైట్ ఇంజనీర్ రాము, స్థానిక కాంగ్రెస్ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఇళ్ల స్థలాలు లేని వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలన్నారు. మంజూరు అయిన ఇండ్లు నిర్మించుకోనట్లయితే ఇండ్లు రద్దు అవుతాయని ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు ఖర్చు తగ్గే విధంగా ఇటు కలు తయారు చేసే యాజమాన్యాలకు లాభా ర్జితంతో కాకుండా తక్కువ ధరకు లబ్ధిదారుని అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమా వేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసి స్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డీఆర్డిఒ శ్రీనివాస్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### తెల్లబంగారానికి కొర్రీలు

(మొదటి పేజీ తరువాయి)

భూ భారతిలో వివరాలు లేకపోయినా తిరస్కరి స్తుండడంతో ఇక్కట్లు ఎదురవు తున్నాయి. తలకొండపల్లి, ఆమనగల్లు మండలంలోని ఆకుతోటపల్లిలో గత నెల 27న కొనుగోళ్లు మొదలవగా ఇప్పటివరకు కేవలం 12,914 క్వింటాళ్లే సేకరించారు. తేమ 12 శాతం కంటే ఎక్కువగా ఉండటంతో నిరాకరిస్తుండగా రైతులు తిరిగి తీసుకెళ్లలేక తల్లాడలోనే ప్రైవేట్ వ్యాపా రులకు విక్రయిస్తున్నారు. ఫలితంగా వ్యాపా రులు క్వింటాకు రూ.2 వేల వరకు తగ్గిస్తు న్నారు. జిల్లాలో 3.5లక్షల ఎకురాలు పత్తి సాగు చేసినప్పటికి 50శాతం పత్తి పొలాల నుండి ఇంటికి చేరలేదు.

### రైతు కుటుంబాలకు పిఎసిఎస్ బాసట

**చైర్మన్ కనకం మొగులయ్య**

**కుల్కచర్ల,నవంబరు 13 ప్రభాతవార్తః** పిఎసిఎస్‌లో సభ్యత్వం ఉన్న ప్రతి రైతు కుటుంబాని పిఎసిఎస్ అండగా ఉంటుందని పిఎసిఎస్ ఛైర్మన్, డిసిసి జిల్లా డైరెకర్ కనకం మొగులయ్య అన్నారు.గురువారం మండల పరిధిలోనిసాల్వీడ్ గ్రామానికి చెందిన రంగి నర్సమ్మ మతి చెందింది. మృతిరాలు రంగి నర్సమ్మకు పిఎసిఎస్‌లో సభ్వతం ఉండడంతో అంత్యక్రియల నిమిత్తం పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ కొండయ్య గౌడ్ అధ్వర్యంలో రూ.9వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ బాలయ్య, డిలర్ లక్ష్మయ్య, శ్రీనివాస్ గౌడ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

### సిఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసి చెక్కు అందజేత

**దుద్యాల్, నవంబరు 13 ప్రభాతవార్తః** మండల పరిధిలోని కుదురుమళ్ళ గ్రామానికి చెందిన గడ్డమీది రాములు కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ ఎల్‌ఓసి 3 లక్షల చెక్కు ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూర్య ప్రకాష్ రెడ్డి అందజేశారు. గడ్డమీది రాములు కుమారుడు మణికంఠ నరాలకు సంబంధించి ఆపరేషన్ కోసం నిమ్స్ హాస్పిటల్ లో అడ్మిట్ అయి ఉన్నాడు. నిరుపేద అయిన రాములు కుటుంబానికి తక్షణ సాయం కింద 3 లక్షల ఎల్‌ఓసి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాజు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

### హస్నాబాద్‌లో కళారి పయట్టు శిక్షణ

**దుద్యాల్, నవంబరు 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో గత మూడు రోజులుగా కళారి పయట్టు శిక్షణ కొనసాగుతుంది. స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణంలో గురువారం ఉదయం శిక్షణ సాగుతుండగా ఇటీవలే గ్రామానికి వచ్చిన తెలుగు చిత్ర సీమ ప్రధాన నటుడు బాహుబలి చిత్రం విలన్ కాలకేయ ప్రభాకర్ శిక్షణ స్థలానికి వచ్చి నేర్చుకునే వారితో, శిక్షకులతో కాసేపు ముచ్చటించారు. కెరళ రాష్ట్రంలో ప్రత్యేకంగా నేర్పించే ఈ కళారి పయట్టు విద్య గురించి ప్రధాన శిక్షకుడు రమేశ్ వివరించారు. ఆనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ, ఎంతో ప్రత్యేకత కల్గిన ఈ విద్య ు బాల్య దశ నుండి నేర్చుకుంటే ఉత్తమం అని, ప్రతి ఒక్కరు శ్రద్ధతో నేర్చుకుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు రాజేశ్ తదితరులు పాల్గొన్నారు

### పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా

**షాద్‌నగర్, నవంబరు 13 ప్రభాతవార్తః** ఫరూఖ్‌నగర్ మండలం హాజిపల్లికి చెందిన కృష్ణవేణికి 3లక్షల 10వేల రూపాయల విలువ గల ఎల్.ఓ.సీని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వెంటనే స్పందించి తమకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఎల్‌ఓసిని అందించిన ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్యశ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం సిఎం సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం బాధితులకు అందిస్తోందని అన్నారు.

## ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చెప్పండి

**-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**ధారూరు, నవంబరు 13 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప ని ు ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం ధారూర్ మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో సైడ్ డ్రైన్, సిసి రోడ్డు, చిల్డ్రన్ పార్క్, వాటర్ ప్లాంట్ ప్రారంభించి పల్లె దవఖానాను సందర్శించారు. రాజాపూర్ గ్రామంలో బీటి రోడ్డు ప్రారంభించారు. ధరూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి భవనం నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. గట్టపల్లి గ్రామంలో నాతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం రిబ్బన్ కట్ చేశారు. మార్కెట్ యార్డులో వివిధ అభివృద్ధి ప నులకు శంకుస్థాపన చేశారు. మహిళా సమైక్య ఆధ్వర్యంలో పేరటి కోళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఎనిమిది లక్షల కోట్ల అప్పుల్లో ఉందని అయినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ప నుల ు ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. ఇది కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగా సాధ్యమవుతుందని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తున్నామని, 500 కే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, మహిళల కోసం స్కీములు తీసుకొస్తున్నారని అన్నారు. ఈ అభివృద్ధి ప నుల ు నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. తీసుకెళ్లకుంటే ప్రజలకు ఎలా తెలుస్తుందని, త్వరలో ఎన్నికలు వస్తున్నాయని అన్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల రోడ్ యాక్సిడెంట్లు గాయపడిన వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మాన్సింగ్, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ హ ుమంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాములు, నాయకులు బాబా ఖాన్, బుజ్జయ్య గౌడ్, ముజఫర్, రవి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ యార్డులో కల్యాణలక్ష్మీ, షాదీముభారక్ చెక్కులను పంపిణీ చేశారు.

**కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

వరి ధాన్యం కొ నుగోలు కేంద్రాల ు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం ధారూర్ మండల పరిధిలోని నాగారంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొ నుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

ధారూర్ మార్కెట్‌లో హరిదాసు పల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిస్ట్రిక్ సివిల్ సప్లై ఆఫీసర్, తహసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీవో నర్సింలు, ఎంపీఓ షఫీ ఉల్లా ఖాన్,మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు మాన్సింగ్, ధారూర్ పిఏసిఎస్ ఛైర్మన్ సత్యనారాయణ రెడ్డి, హరిదాసు పల్లి పిఏసిఎస్ వెంకట్ రెడ్డి, సీఈవో నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి జనసేనలో ముసలం

**జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ నియంతత్వ పోకడలతో తిరుగుబాటు**

**షాద్‌నగర్ టౌన్, నవంబరు 13 ప్రభాతవార్త :** బర్క కృష్ణ తీరుపై మండిపడుతున్న బిసిసేన షాద్‌నగర్ అసెంబ్లీ బిసి సేనలో చీలిక అనివార్యం కానుంది.. సంఘంలో ఏకపక్ష నిర్ణయాలు, నియంతృత్వ ధోరణి తదితర నిర్ణయాలతో సంఘం సతమతమైంది. ప్రస్తుతం బీసీ సేన రెండుగా చీలబోతుందని విశ్వస నీయ సమాచారం. ఈ నేపథ్యంలో బిసిసేన నుండి వివేది స్తున్నవారు కొత్తగా బీసీ జనసేన పేరుతో కొత్త కుంపటి మొదలు పెట్టబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. బిసి సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ నియంతత్వ పోకడలు ఏకపక్ష నిర్ణయాలతో సంఘంలో సభ్యుల మధ్య చిచ్చుపెట్టే విధంగా వ్యవహరిస్తున్నారన్న ఆగ్రహంతో సభ్యులు ఊగిపోతున్నారు. ఈ నేపథ్యంలో బిజినల్ తిరుగుబాటు మొదలై కొత్త సంఘాన్ని ఏర్పాటు చేసుకునేందుకు సభ్యులు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. జై బిసి జనసేన పేరుతో కొత్త సంఘాన్ని త్వరలోనే స్థాపించబోతున్నట్లు తెలుస్తోంది. సంఘంలో బర్క కృష్ణ, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్యాట జయ తదితరులు మరి కొంతమంది కలిసి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని కొందరి మెప్పుకోసం జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ సైతం ఏకపక్ష నిర్ణయాలతో మిగతా సభ్యులను పక్కన పెట్టడం కారణం లేకుండా వారిపై సస్పెండ్ చేయడం పట్ల మిగతా సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎవరికోసం సంఘాన్ని నిట్ట నిలువునా చీల్చడం సబబు కాదని పలు సందర్భాలలో చెప్పినప్పటికీ అర్థం చేసుకునే పరిస్థితులు కనిపించడం లేదని భావనతో కొత్త సంఘాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలుస్తుంది. ఇటీవలే బిసి సేన కు చెందిన మహిళ నాయకురాలు జయ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో సంఘంలో చీలిక పుట్టింది. బీసీ బిడ్డగా జనాదరణ పొందుతున్న వీర్లపల్లి శంకర్ ను టార్గెట్ చేస్తూ జయ చేసిన కొన్ని వ్యాఖ్యలపై అదే సంఘానికి చెందిన ఫరుక్ నగర్ బిసి సేన మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్, అసెంబ్లీ కన్వీనర్ కత్తి చంద్రశేఖర అప్ప తదితరులు ఈ అంశాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎమ్మెల్యే శంకర్ పై అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాత్రమే మాట్లాడుతున్న జయతీరును జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ తప్పు పట్టకుండా ఆమెను సమర్థించడం పట్ల సంఘంలో విభేదాలు తలెత్తాయి. ఎమ్మెల్యే పై లేనిపోని విమర్శలు చేసిన జయ పై చర్యలు తీసుకోకుండా చివరాకరకు ఇది తప్పని చెప్పిన మిగతా సభ్యులపై వేటువేస్తూ స్రవంతి వెంకటేష్ సుధాకర్ మరికొందరిపై సస్పెన్షన్ వేటు వేయడం ఎంతవరకు సమంజసం అంటూ స్రవంతి ప్రశ్నిస్తున్నారు. సంఘంలో మహిళల పట్ల కొందరికి మాట్లాడే పద్ధతి తెలువదని అందుకే కొందరి తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు స్రవంతి చెబుతున్నారు.



## సమాజాన్ని చైతన్యపరచే పద్యాలు స్ఫూర్తి దాయకం

**షాద్‌నగర్, నవంబరు 13 ప్రభాతవార్త :** నేటి సమాజంలో సాహిత్యం కేవలం వినోదానికి పరిమితం కాకుండా, ఆలోచనలకు దారితీసే సాధనమై మారుతోంది. అక్షరాలతో ప్రజల్లో చైతన్యం నింపగలగడం రచయితకు లభించే గొప్ప గౌరవమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గురువారం పట్టణ కేంద్రంలోని దేవి గ్రాండ్ హోటల్లో తూర్పాటి వెంకటేష్ ఆధ్వర్యంలో రచయిత సదుల ఆంజనేయులు రచించిన బండారి శతకం రచయితకు అభినంద సభలో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండారి రమేష్ హాజరై మాట్లాడారు. సదుల ఆంజనేయులు రచనల్లో సామాజిక స్పృహ, మానవ విలువలు, నైతికతల సమ్మేళనం కళ్లకు కట్టినట్టుగా బండారి పుస్తకంలో అద్భుతంగా పొందు పరిచారు. ఆయన రచనలు కేవలం పదబంధాల సమాహారం కాకుండా, జీవన సత్యాలను ప్రతిబింబించే అక్షర చిత్రాలుగా నిలుసు ఉన్నాయని కొనియాడారు. ఈ సందర్భంగా తూర్పాటి వెంకటేష్ మాట్లాడుతూ...ఈ బండారి శతకం"లోని ప్రతి పద్యం సమాజానికి ఒక సందేశం అందిస్తోందని, సదుల ఆంజనేయులు తన ఆలోచనలను ప్రజల హృదయాల వరకు తీసుకెళ్లే కవిగా నిలుస్తారని అన్నారు. ఈ పుస్తకం కొత్త తరం యువతకు దారి చూపే అక్షర దీపమని ప్రశంసించారు. రచయిత సదుల ఆంజనేయులు మాట్లాడుతూ.. సమాజంలో మార్పు రావాలంటే మనలో ఆత్మపరిశీలన మొదలుకావాలి. మన ఆలోచనల్లో సానుకూలత ఉంటేనే సమాజం ముందుకు సాగుతుంది. నా రచనల ఉద్దేశం అదే ఆలోచింపజేయడం, మేల్కొలిపించడమని తెలిపారు. విశ్లేషణాత్మక కథనాలు , ప్రతి వ్యక్తి హృదయాన్ని తాకుతుందని ఆశ భవం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వానరాశి యాదయ్య, కళ్లెం ఊశయ్య , కళ్లెం మల్లేష్, వాన రాశి స్వామి,వానరసి జగన్,వానరసి నర్సింలు, మోటం మల్లేష్, సదుల రామస్వామి, సదుల యాదయ్య, తూర్పాటి దశరథ్, సదుల పెంటయ్య, సదుల నందు, సదుల ముత్యాలు, మోటం కుమార్, సాహిత్య కళాకారుడు వద్దే రామేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అదురులేదు..బెదురు లేదు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. మణికొండ మున్సిపల్ ఇంజనీరింగ్ డీఈ దివ్యజ్యోతి ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు ఆమె భర్త వీడియోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో ఉన్నతాధికారులు ఆమెను ఇక్కడి నుంచి తప్పించారు. ఆమెపై ఏసీబీ కేసు నమోదైనప్పటికీ ఇప్పటి వరకు అరెస్ట్ చేయలేదు. నెక్నంపూర్ లోని ఓ నిర్మాణానికి నిరంభ్యంతర పత్రం జారీ కోసం రూ.2.50 లక్షలు డిమాండ్ చేసిన ఇరిగేషన్ ఏఈ నిఖేష్, గండిపేట సర్వేయర్ గణేశ్ ఎన్‌ఓసీ జారీ కోసం భారీగా డబ్బులు డిమాండ్ చేసి పట్టుబడ్డారు. ఆ తర్వాత నీటిపారుదలశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బన్సీలాల్, అసిస్టెంట్ ఇంజనీర్ కార్తీక్‌ను ఏసీబీ కేసులో అరెస్ట్ చేశారు. ఏఈ నిఖేష్ రూ.500 కోట్లకు పైగా ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తించి, కొంత మొత్తాన్ని స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. గోపన్పల్లిలోని నిర్మాణంలో ఉన్న ఓ భవనానికి విద్యుత్ మీటర్ మంజూరు కోసం రూ.50 వేలు డిమాండ్ చేసి గచ్చిబౌలి డివిజన్ ఏడీఈ సతీశ్ ఏసీబీకి చిక్కారు. ఆయన రూ.వంద కోట్లకు పైగా ఆస్తులను కూడబెట్టినట్లు గుర్తించారు. మంచాల మండలంలోని ఓ వెంచర్లో రోడ్డుకు అడ్డుగా ఉన్న 11 కేవీ లైన్ల తొలగింపునకు ఏడాది క్రితం సరూర్ నగర్ డివిజన్ టెక్నికల్ డీఈ టి.రామ్మోహన్ రూ.18 వేలు లంచంగా తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. అతా విక్టోరియా మెమోరియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభుదాస్ గతేడాది సెప్టెంబర్‌లో ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.29 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. తుర్కయాంజాల్ పరిధిలోని 200 గజాల గ్రామకంఠం భూమి రిజిస్ట్రేషన్‌కు రూ.70 వేలు లంచంగా తీసుకుంటూ వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ ఏసీబీకి పట్టుబడ్డారు.

పాస్‌లో జెండర్ సవరణకు డబ్బులు డిమాండ్ చేసిన కేసులో ఆమనగల్ తహసీల్దార్ లలిత సహా సర్వేయర్ రవిలపై కేసు నమోదైంది. భూమి పేరు మార్పిడి విషయంలో రూ.50 వేలు లంచంగా తీసుకుంటూ జూలై 1న తలకొండపల్లి తహసీల్దార్ నాగార్జున సహా వీఆర్ఏ యాదగిరి ఏసీబీకి దొరికారు. నిషేధిత జాబితాలోని భూమిని పట్టా భూమిగా మార్చేందుకు రూ.12 లక్షలు డిమాండ్ చేసిన ఘటనలో మే 28న ఇబ్రహీంపట్నం ఆంవ్ కృష్ణను ఏసీబీ అరెస్ట్ చేసింది.ఆ తర్వాత తహసీల్దార్ 12 గంటల పాటు ఆఫీసులో తనిఖీలు చేపట్టింది. నిషేధిత జాబితాలో ఉన్న 14 గుంటల వ్యవసాయ భూమిని పట్టా భూమిగా మార్చేందుకు గతేడాది ఆగస్టులో రూ.8 లక్షలు లంచంగా తీసుకుంటూ అప్పటి అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి సహా సీనియర్ అసిస్టెంట్ మదన్మోహన్ రెడ్డి ఏసీబీకి చిక్కారు.

## ఏడాదిలోపు బీజాపూర్ రోడ్డు పూర్తి చేయిస్తా

**పూడూరు, నవంబరు 13, ప్రభాతవార్త :** అప్పా జంక్షన్‌నుండి మన్నెగూడ వరకు హైద్రాబాద్-బీజాపూర్ నాల్గులైన్ల జాతీయ రహదారి నిర్మాణపు పనులను ఏడాదిలోపల పూర్తి చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మెగా కన్‌స్ట్రక్షన్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి రోడ్డు నిర్మాణపు పనులను పర్యవేక్షించిన అనంతరం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ వద్ద రోడ్డు విస్తరణ పనుల ట్రయల్‌రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



మన్నెగూడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

రహదారి నిర్మాణంపై పర్యావరణ ప్రేమికులు గ్రీన్‌ట్రిబ్యునల్‌లో వేసినకేసును విరవపచేయడానికి సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవచూపి తనకు ఆబాధ్యతను అప్పగించగా,తాను నేషనల్ హైవే అధికారులతో, సేవ్‌బనియన్ ట్రీసంస్థ ప్రతినిధులతో చర్చించి కేసును విరమించేలా కృషిచేశానని వివరించారు. రహదారికి ఇరువైపుల ఉన్న మర్రిచెట్లను తొలగించకుండా రోడ్డుమధ్యలో వచ్చే విధంగా ప్రణాళికలు తయారు చేసినట్లు,తొలగించ తలపెట్టిన 135 మర్రి చెట్లను ఇతర చోట్ల నాటేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అక్టోబర్ 31న గ్రీన్‌ట్రిబ్యునల్ స్టేఎత్తివేయడంతో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు జాతీయ రహదారి విస్తరణ పనులను ప్రారంభించినట్లు జరిగిందన్నారు.46 కిలోమీటర్ల పొడవుఉన్న ఈ రహదారని నాల్గు భాగాలుగా విభజించి నాల్గు గ్రూపులును ఏర్పాటు చేసి పనులను అప్పగించడం జరిగిందని,దీనివల్ల రోడ్డు నిర్మాణం వేఘంగా జరిగే అవకావం ఉందన్నారు.అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు ఈ జాతీయ రహదారిని వరల్డ్‌క్లాస్ రోడ్డుగా నిర్మించి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా ఉండేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు.నిర్మాణ సమయంలో ఎలాంటి సమస్యలు వచ్చినా పోలీసు,రెవెన్యూ సిబ్బందితో చర్చించి పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL DISTRICT JUDGE: AT L.B. NAGAR, R.R. DISTRICT
O.S. No. 51 OF 2013

BETWEEN:
Sri Gundla Mallesha (Died per Lr's)
Sri Gundla Balamma & 4 others. ...Plaintiffs
AND
Sri Gundla Pochaiah (Died per Lrs')
& 14 ors. ...Defendants

NOTICE

TO,
1. Chitte Manjula, W/o late Beerappa, D/o G Mallesh, aged about 43 yrs, Occ: Housewife, R/o Sirigipuram Village, Maheshwaram Mandal, R.R. District. (RESPONDENT NO. 8)
2. Ashangari Suramma, D/o late G Mallesh, aged about 39 yrs, Occ: Housewife, R/o Maheshwaram Village & mandal, R.R. District. (RESPONDENT NO. 9)
3. Pippalla Yadamma, D/o Late G. Mallesh, Aged about 35 yrs, Occ: Housewife,R/o Porandla Village, Maheshwaram Mandal, R.R. District. (RESPONDENT NO.10)
4. Kothapally Srisailam, S/o late G Beerappa, Aged about 33 yrs, Occ: Agriculture, R/o Gollapally Village, Shamshabad Mandal, R.R District. (RESPONDENT NO. 11)
5. Mallela Srisailam, S/o Yadaiah, Aged about 45 yrs, occ: Agriculture, R/o BC Colony, Abdullapurmet Village& mandal, R.R.District. (RESPONDENT NO. 13)
6. Barla Padma, W/o Ravi, D/o Yadaiah, Aged about 42 yrs, Occ: Housewife, R/o Uppal, Hyderabad. (RESPONDENTS NO. 15)

Please take notice that the above named plaintiffs have filed a suit for Partition and Separate Possession Vide O.S. No. 51 of 2013, the said suit is posted to 27-11-2025 for your appearance, appear before the Hon'ble I ADDL DISTRICT & SESSIONS JUDGE: AT L.B. NAGAR, R.R. DISTRICT, on 27-11-2025 at 10:30 AM, either in person or through your counsel. Failing which order will be passed on your absence.

(BY ORDER OF THE COURT)
M/s Vennamraj Venkateshwar Rao, Vennamraj Vijay Kumar, & Vennamraj Pranay Kumar, Advocates,
OFFICE. 110 & 111, 1ST FLOOR, JADE ARCADE COMPLEX, M.G ROAD, PARADISE CIRCLE, SECUNDERBAAD.50003.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT. AT: MEDCHAL
O.S No. 697 of 2025

Between:
Sri. Patha Narasiah & 2 others ...Plaintiffs
And
The Tahsildar, Medchal Mandal, & another ...Defendants

NOTICE

To,
All Concerned

Please take notice that my clients by names 1) Sri. Patha Narasiah, S/o Late Patha Vittal, aged about 76 years, Occ: Business, R/o H.No. 1-93, Kothur Village, Mulug Mandal, Siddipet District, 2) Sri. Patha Sathaiah, S/o Late Patha Vittal, aged about 60 years, Occ: Business, R/o Plot No. 1-91/2, Kothur Village, Mulug Mandal, Siddipet District, and 3) Sri. Patha Satyanarayana, S/o Late Patha Vittal, aged about 70 years, Occ: Business, R/o Plot No. 1-91/2, 3rd Ward, Kothur Village, Mulug Mandal, Siddipet District, filed suit for Declaration to declare them as absolute owners and possessors of suit property i.e., All that part and parcel of land bearing Plot No.7 Part (North side portion), admeasuring 83.33 Sq yards out of total plot No.7 admeasuring 250 Sq.yards in Sy.No. 103, situated at backside of Bus Depot, Medchal Village and Mandal, Medchal Malkajgiri District., bounded by: North: Plot No. 6, South: Plot No 7/part 1/3 of 250 Sq. yards, East: 25' wide road and West: Plot No. 4 and also declare them only legal heirs of Patha Vittal against concerned before Hon'ble I Addl. Junior civil Judge, Medchal the above suit is posted to 28 -11-2025 for your appearance. Hence the above named and All Concerned are hereby directed to appear personally or through Authorized representative or through Advocate appointed by you on the said date i.e. 28-11-2025 at 10.30 AM before the Hon'ble Court without fail, otherwise the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT//
T. SATYANARAYAN
G. NAGARAJU GOUD
Advocate
# Flat No. 403 Jeevani Apartments, 7th Cross, Road No. 1, Rock town Colony, Mansoorabad, R.R.District. Ph: 90590 08086

## చాలాకాలంగా నిధులు లేక మరమ్మతులు చేయలేకపోయాం

**రోడ్లు, నీటిపారుదలపై సమీక్షలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** తాండూరు నియోజక వర్గంలో పెండింగ్ పనులు వేగవం తంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే బీ.మనో హర్‌రెడ్డి ఆదేశించారు. రూ.200 కోట్లతో చేపడు తున్న పనులు నిరాటంకంగా చేపట్టాలని సూచించారు. మార్చికల్లా కొత్త రోడ్లు ఉపయోగంలోకి రావాలని స్పష్టం చేశారు. గురువారం హైదరా బాద్ లోని తన కార్యాలయంలో రోడ్లు భవనాలు, నీటిపారుదలశాఖ ఇంజనీ ర్లతో సమీక్షించారు. తాం దూరు నుంచి వికారాబాద్ రోడ్డు, కోకట్ నుంచి బాగాయిపల్లి రోడ్డు, తాం దూరు నుంచి కోటపల్లి రోడ్డు, కరణ్‌కోట నుంచి గౌతాపూర్ రోడ్డు, అగ్గ నూరు నుంచి బషీరాబాద్ రోడ్డు, బషీరాబాద్ నుంచి జీవన్గీ మీదుగా కరణ్‌కోట వరకు పనులు నాణ్యతాయుతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దాంతో పాటు తాండూ రు బైపాస్ రోడ్డు కూడా పున: ప్రారంభించాలని డీఈ శ్రవణ కుమార్, ఇతర అధికారులకు సూచిం చారు. ఎలాంటి సమస్య వచ్చి నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్క రిస్తామని చెప్పారు. ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించిందని, నిధుల మంజూ రుకు వెనకాడే ప్రసక్తే లేద న్నారు. ఇప్పుడు నడుస్తున్న పను లకు ఇదివరకే నిధులు మంజూరు చేయిం చామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇరిగేషన్ అధికారు లతో మాట్లా డుతూ జుంటుపల్లి, కోటపల్లి ప్రాజెక్టులను తీర్చిదిద్దాలని ఆయన ఆదేశించారు. చాలాకాలంగా నిధు ల్లేక నీటివ నరులు మరమ్మతుకు నోచుకోలేదని చెప్పారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు.

కాల్వలు మర మ్మతులు చేసి చివరి ఆయకట్టు భూ ముల వరకూ నీరు అందించాలని స్పష్టం చేశారు. యాలాల వద్ద 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న శివసాగర్ ప్రాజెక్టు పూర్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న నీటివ నరులను మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# చౌదరి గూడెంలో సిఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**జిల్లేడు చౌదరి గూడెం, నవంబరు 13, ప్రభాతవార్త :** పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం జిల్లేడు చౌదరిగూడెం మండలానికి రూ. 2లక్షల 86 వేల 500 విలువ గల సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వెంటనే స్పందించి తమకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందించినట్లు బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు, తాలూకా బిసి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర ఎస్సి సెల్ జాయింట్ కన్వీనర్ అశోక్, ఆంజనేయులు , మండల యూత్ అధ్యక్షుడు కుమార్, సత్యనారాయణ రెడ్డి, శివమోళి


ముఖ్యమంత్రి సహానిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

, నర్సింహులు, నవీన్ గౌడ్, యాదగిరి గౌడ్, వెంకటేష్, రామచంద్రయ్య, భాస్కర్ గౌడ్, మోహన్, పద్మారం వెంకటేష్ యాదవ్, బొమ్మగాళ్ళ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.


ప్రతాప సింగారంలో హైడ్రా అక్రమ కూల్చివేతపై విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రైతు ఎం. కౌశిక్‌రెడ్డి.

## హైడ్రాపై న్యాయ పోరాటం కొనసాగిస్తున్నాం

బాధిత రైతు కౌశిక్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 13, ప్రభాతవార్త :** హైడ్రా అధికారులు హైకోర్టు ఆదేశాలను ఉల్లఘించి అక్రమంగా తమ వ్యవసాయపొలంలోని ప్రహరిగోడను కూల్చివేశారని బాధితుడు మలిపెద్ది కౌశిక్‌రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపల్ ప్రతాప సింగారంలోని సర్వేనెంబర్లు 315,316లలోని ఆరు ఎకరాల14 గుంటల భూమిలో రైతు ఏర్పాటు చేసుకున్న ప్రహరిగోడను, అందులో గల పండ్లమొక్కలను హైడ్రా అధికారులు ఇటీవల ధ్వంసం చేసి రైతుకు తీవ్ర నష్టం వాటిల్లచేసినట్లు కౌశిక్‌రెడ్డి తన పొలంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. హైడ్రా అధికారులు హైకోర్టు ఆదేశాలను సైతం ఉల్లఘించినట్లు తెలిపారు. ఈ భూమి తమరి నాన్నగారైన మలిపెద్ది మధుసూదన్‌రెడ్డి పేరున ఉండగా ఎలాంటి యాజమాన్య హక్కు లేదన్నట్లు అధికారులు కూల్చివేయడం సరికాదని అన్నారు. హైడ్రా అధికారులు తగిన విచారణ చేయకుండా స్థలపరిశీలన చేయకుండానే అక్రమంగా వ్యవసాయభూమిలోకి ప్రవేశించి కాంపౌండ్‌వాల్‌ను కూల్చివేసి, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ, మామిడి, నిమ్మ ఇతర పంటచెట్లను ధ్వంసం చేసినట్లు తెలిపారు. దీంతో రైతుకు భారిగా నష్టం వాటిల్లిందని అన్నారు. దీంతో న్యాయం కొరకు హైకోర్టును అశ్రయించి హైడ్రాపై కాన్‌టెంప్ట్ ఆఫ్ కోర్టు చర్యలు తీసుకునే విధంగా కోర్టును ఆశ్రయించినట్లు కౌశిక్‌రెడ్డి తెలిపారు.

## పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలి

టిఎస్ యుటిఎఫ్ యూనియన్ డిమాండ్


సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

**కుల్కచర్ల, నవంబరు 13 ప్రభాతవార్త:** రాష్ట్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించి విధంగా ఉద్యో, ఉపాధ్యాయులకు పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ. రాములు కోరారు.

గురువారం ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత మూడు నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెలించాలని, రిటెర్డ్ అయిన ఉద్యోగులకు

వెంటనే గ్రాటివిటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బకాయిల ద్వారా ఉద్యోగుల ఇబ్బందుల పడుతున్నారని వారిని గుర్తించి ప్రభుత్వం వెంటనే చర్యలు బెనిపిట్స్ అందేల కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్, ప్రధానకార్యదర్శి వెంకటేష్, గౌరవ అధ్యక్షులు సేవకు రమేస్, జిల్లా బాధ్యులు అజ్మత్, మండల నాయకులు మహేష్, మల్లేష్, నర్సింలు, రమేష్, ప్రకాశం, తదితరులు పాల్గొన్నారు.

## పోచారం పరిధిలో వేర్వేరు చోట్ల సైబర్ మోసాలు

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 13 ప్రభాతవార్త:** పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు వేర్వేరు చోట్ల సైబర్ మోసాలు జరుగగా పోలీసులు కేసు నమోదు చేసిన సంఘటన చోటుచేసుకుంది. సిఐ రాజు వర్మ తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నవదుర్గా నగర్ కాలనీలో నివాసం ఉండే ఎం. రవి ( 28 )కి ఈ నెల 12 వ తేదిన గుర్తు తెలియని వ్యక్తి 7509414952 అనే నెంబరు నుండి వాట్సాప్ టెలిగ్రామ్‌లింక్ పంపాడు. టెలిగ్రామ్ ఐడీ క్రియేట్ చేసుకుంటే పెద్దహోటల్స్‌లో రేటింగ్ ఇస్తామని చెప్పాడని బాధితుడు పేర్కొన్నారు. ఐడీ క్రియేట్ అయ్యిందని డబ్బులు చెల్లిస్తే మీ డబ్బులు రెండింతలు అవుతాయని ఆగంతకుడు బాధితుడికి తెలిపాడు. దీంతో ఆగంతకుడి మాటలు నమ్మిన బాధితుడు రవి పలుమార్లు దాదాపుగా ఒక లక్షా 9 వేల రూపాయలు పంపాడు. తర్వాత అతడికి చాలాసార్లు ఫోన్‌చేస్తే ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చినట్లు తెలిపారు. దీంతో తాను మోసపోయాననవి గ్రహించిన రవి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మరో సంఘటనలో వివరాలు ఇలా ఉన్నాయి. పోచారం గ్రామంలో నివాసం ఉండే సూర్యాపేట్ రావులపల్లికి చెందిన ఎన్. శరణ్ ( 28 ) ఈ నెల 4 వ తేదిన గుర్తు తెలియని వ్యక్తి 8478870036 నుండి ఫోన్‌చేసి ఆక్సిస్ బ్యాంకు నుంచి ఇన్స్యూరెన్స్ వచ్చిందని తెలిపాడు. శరణ్ ఫోన్‌కు లింక్ పంపించి మై ఆక్సిస్ ఇన్సూరెన్స్‌లో లాగిన్ కావాలని తెలిపాడు. వైబెసైట్‌లో ఫోన్ నెంబరు ఎంటర్ చేయగా వచ్చిన ఓటీపీని నింపీ సదరు వ్యక్తికి తెలిపాడు. దీంతో బ్యాంకు ఖాతా నుండి పలు విడతలుగా ఒక లక్షా 34 వేల 389 రూపాయలు డెబిట్ అయ్యినట్లు బాధితుడు పోలీసులకు తెలిపాడు. తిరిగి అదే నెంబర్‌కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో శరణ్ తాను మోసపోయినట్లు గ్రహించి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ సీఐ రాజు వర్మ తెలిపారు.

## పంటల సాగుపై అవగాహన

అంగడి చిట్టంపల్లి గ్రామాన్ని సందర్శించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

**పూడూరు, నవంబరు 13 ప్రభాతవార్త:** పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి గ్రామాన్ని గురువారం వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు పర్యటించి రైతులకు పలు రకాల పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో అంగడి చిట్టంపల్లి గ్రామం వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. రైతు ఉత్పాదక సంఘాల ఏర్పాటుతో కలిగే లాభాలగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. అరుణశ్రీ, డా. పద్మ, డా. మల్లయ్య, ఎఓ తులసీరాం, విస్తీర్ణ అధికారి ఎలాయాస్, నాయకులు శకీల్, చెన్నయ్యగౌడ్, రవి, విఠలయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్ గూడలో..
## ముగిసిన దుష్యంత్ రెడ్డి అంత్యక్రియలు

**నందిగామ, నవంబరు 13, ప్రభాతవార్త :** ప్రముఖ నిర్మాత, దర్శకుడురియల్ ఎస్టేట్ , వ్యవసాయ రంగంలో పేరు ప్రఖ్యాతులు గాంచిన ప్రముఖ దర్శకుడు దుష్యంత్ రెడ్డి అంత్యక్రియలు గురువారం మధ్యాహ్నం. నందిగామ మండల కేంద్రంలోని చంద్రాయన గూడ వద్ద ఆయన ఫామ్ హౌస్ లో జరిగాయి. బుధవారం గుండెపోటుతో మృతి చెందిన దుష్యంత్ రెడ్డి గతంలో ప్రముఖ దర్శకుడు శశి ప్రీతంతో కలిసి ఎక్స్ రోడ్స్ సినిమాలో సహనిర్మాతగా వ్యవహరించారు. ఈయన అంత్యక్రియలో షాద్నగర్ పట్టణానికి చెందిన పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వ్యాపారవేత్తలు, హైదరాబాదుకు చెందిన పలువురు సినీ ప్రముఖులు, స్థానిక జర్నలిస్టులు పాల్గొని ఆప్త మిత్రునికి కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు.


సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ దివ్య సింగ్

## ఆడపిల్లల్ని కాపాడుకోవడం అందరి బాధ్యత

ఐసిడిఎస్ సూపర్వైజర్ దివ్య సింగ్

**కేశంపేట , నవంబరు 13, ప్రభాతవార్త :** పుట్టిన ప్రతి ఆడబిడ్డను, శిశువులను కాపాడుకునే బాధ్యత మన అందరిదీ అని ఐసిడిఎస్ సూపర్వైజర్ దివ్య సింగ్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని దత్తాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో, బేటి పడావో కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు, శిశు విక్రయాలపై అవగాహనపై సదస్సు నిర్వహించడం జరిగిందని అన్నారు. సమాజంలో బాల్య వివాహాలు, శిశు విక్రయాలు చట్ట విరుద్ధమని, పుట్టిన ప్రతి ఆడబిడ్డను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు తమ చదువుపై ప్రత్యేక దృష్టి సారించి వారు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. బాల్యవివాహాలను ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని అలాంటి వాటిని ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.


డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్

## బస్సు సౌకర్యం కల్పించండి

డిపో మేనేజర్‌కు వినతి

**కేశంపేట, నవంబరు 13, ప్రభాతవార్త :** మహేశ్వరం డిపో నుండి కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట , సంగేమ్ గ్రామాల మీదుగా షాద్ నగర్ పట్టణానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కేశంపేట మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్ గురువారం మహేశ్వరం డిపో మేనేజర్ లక్ష్మీ ్మ సుధకు వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మేనేజర్ త్వరలో మీరు కోరిన రూట్లల్లో బస్సు సౌకర్యాన్ని కల్పిస్తానని హామీ ఇచ్చినట్టు జగదీశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు శంకర్, కడ్తాల శ్రీధర్ పాల్గొన్నారు.

## పల్లెల్లో పండుగ వాతావరణం

నేడు నరసప్పగూడకు ఎమ్మెల్యే రాక

**నందిగామ, నవంబరు 13, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభ వేడుకలు పల్లెలకు కొత్త అందాలు తెచ్చిపెడుతున్నాయి. నందిగామ మండలం నర్సప్పగూడలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, హాజరవుతున్నట్లు మాజీ సర్పంచ్ కావలి కృష్ణ యాదవ్ తెలిపారు. ఎన్నో ఏళ్లనాటి సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారులు గృహప్రవేశ వేడుకలను ఘనంగా జరుపుకోవడానికి వేడుకలకు సంసిద్ధమైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## శామీర్‌పేట మండల టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులుగా పి.తిరుమలేశ్ ఎన్నిక

**శామీర్‌పేట, నవంబరు 13, ప్రభాతవార్త :** శామీర్‌పేట మండల టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులుగా పి. తిరుమలేశ్ ఎన్నికయ్యారు. గురువారం శామీర్‌పేట మండల టిఎస్ యుటిఎఫ్ సమావేశం తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. మండల టిఎస్ యుటిఎఫ్ కార్యవర్గంను సభ్యులు ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు జయసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మదన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ,



శామీర్‌పేట మండల టిఎస్ యుటిఎఫ్ కార్యవర్గం ఎన్నిక సందర్భంగ పాల్గొన్న జిల్లా అధ్యక్షులు జయసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మదన్‌రెడ్డి, నూతన అధ్యక్షులు పి.తిరుమలేశ్ తదితరుల దృశ్యం

శ్రీనివాస్, స్థానిక ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డిల సమక్షంలో శామీర్‌పేట మండల టిఎస్ యుటిఎఫ్ కార్యవర్గంను సభ్యులు ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. శామీర్‌పేట మండల టిఎస్ యుటిఎఫ్ నూతన అధ్యక్షులుగా పి. తిరుమలేశ్, గౌరవాధ్యక్షులుగా బి. సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ఎం గోపాల్‌చారి, బి. రాములు, మహిళా ఉపాధ్యక్షురాలుగ ఎ. నాగపూర్ణిమ, ప్రధాన కార్యదర్శిగా యు. కుమార్, ఆర్థిక కార్యదర్శిగా ఎం. శ్రీనివాస్, కార్యదర్శులుగా నెహ్రూనాయక్, అంజయ్య, టి. మంజుల, డి. సందీప్, కె. శారద, డి. విజయశాంతి, పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా కల్యాణ లక్ష్మి

ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి


కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే

**కుల్కచర్ల, నవంబరు 13, ప్రభాతవార్త :** పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్దిదారులకు మంజూరైన 80 కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వం పేదింటి ఆడపడుచులకు కొండంత అండగా భరోసా ఇస్తుందన్నారు. రాష్టాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సిఎం రెంవంత్ రెడ్డి ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, డిడిబి జిల్లా డైరెటర్ పిఎసిఎస్ ఛైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటి ఛైర్మన్ బిఎస్ ఆంజనేయులు, తాహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ భాస్కర్ గౌడ్, పాంబండ ఆలయ ఛైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, బ్లాక్‌బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి గోపాల్ నాయక్, పార్టీ మాజి అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు కృష్ణరెడ్డి, గడ్డం వెంకటయ్య, మహేష్, మోర వెంకటయ్య, కుర్మయ్య, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

.మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి

**శామీర్‌పేట, నవంబరు 13, ప్రభాతవార్త :** మూడు గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి ప్రారంభించారు. గురువారం శామీర్‌పేట సొసైటీ పరిధిలోని శామీర్‌పేట, అలియాబాద్, జగ్గంగూడలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ వడ్ల రకం క్వింటాలుకు 2,389రూపాయలు, కామన్ రకం 2,369రూపాయలు, సన్న రకం వడ్లు 2389రూపాయలతో పాటు 500రూపాయల బోనస్ మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్. మధుకర్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి ఛైర్మన్ బి. నర్సింలుయాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి. జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట మండల మాజీ జడ్పీటిసి ఎం. అనితలాలయ్య, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం. ఐలయ్యయాదవ్, సొసైటీ డైరక్టర్లు, మేడ్చల్ ఎబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి. వేణుగోపాల్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు


శామీర్‌పేట సొసైటీ ప్రాంగణంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, తదితరుల దృశ్యం

ఎస్. మోహన్‌రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, మండల బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, పలువురు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలి

వెల్స్పన్ ఫౌండేషన్ సిఎస్‌ఆర్ హెడ్ కె.సురేఖ



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**షాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని వెల్స్పన్ ఫౌండేషన్ సిఎస్ఆర్ హెడ్ కె. సురేఖ అన్నారు. వెల్స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిసిటి వారి సహకారంతో తాళ్లపల్లి, హైతాబాద్, సర్దార్ నగర్, షాబాద్ బాలుర ఉన్నత పాఠశాల 9వ,10వ తరగతి విద్యార్థులకు తెలంగాణ మోడల్ స్కూల్ షాబాద్ 6వ, 7వ, 8వ, 9వ తరగతి విద్యార్థులకు ఆరోగ్య, కెరీర్ పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. సుమారు వివిధ పాఠశాలలకు చెందిన 530 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ ఆరోగ్యంపై విద్యార్థులు శ్రద్ధ చూపాలన్నారు. పదవ తరగతి అనంతరం పై చదువులపై అవగాహన, అందుబాటులో ఉన్న కోర్సులు, లక్ష్యాన్ని విద్యార్థులు ఎంచుకోవాలన్నారు. వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఉన్నత స్థాయిలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానో పాధ్యాయులు కవిత, విష్ణువర్ధన్ రెడ్డి, బాలరాజు, లక్ష్మణ్, వెల్స్పన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, పీసీటీ సిబ్బంది, కంపెనీ సిబ్బంది, పాల్గొన్నారు.


ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు

## పేదల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం..

**దుద్యాల్, నవంబరు 13, ప్రభాతవార్త :** గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా, పేదలకు సంక్షేమ పథకాలు అందాలన్న కాంగ్రెస్ తోనే సాధ్యం అని జిల్లా ప్రధానకార్యదర్శి మేర్గు వెంకటయ్య అన్నారు. గురువారం దుద్యాల్ లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్ తో కలిసి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఇళ్లు మంజూరు చేయాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యం అని, పేదల సంక్షేమ పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఒక్క ఇళ్లు కూడ మంజూరు చేయలేదన్నారు. గ్రామానికి 70 ఇండ్లు మంజూరు కాగా 53 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. మంజూరైన వాటిలో 17 ఇండ్లకు సంబంధించిన ప్రొసిడింగ్స్ రావడం ఆలస్యం కావడంతో ప నులు ప్రారంభించలేదని, ప్రస్తుతం అన్ని ప్రొసిడింగ్స్ వచ్చాయని వాటిని లబ్దిదారులకు అందించామన్నారు. గ్రామంలో వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు సాగుతున్నాయని అన్నారు. గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ ఖాజ, సత్యనారాయణ, సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యాసంస్థల తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**కొడంగల్ రూరల్, నవంబరు 13, ప్రభాతవార్త :** మెడికల్ కళాశాల, గురుకులాల తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని జేఏసీ కో కన్వీనర్‌లు సురేశ్‌కుమార్, మాసాని వెంకటయ్య అన్నారు. కొడంగల్‌కు మంజూరైన మెడికల్ కళాశాల, గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించడం సరైంది కాదన్నారు. గురువారం కొడంగల్ మండలంలోని పోచమ్మ తండాలో కొడంగల్ అభివృద్ధికి మేము సైతం వాల్‌పోస్టర్‌లను విడుదల చేశారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని కొడంగల్ ప్రాంతం సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో అభివృద్ధి జరుగుతుందని భావించిన ప్రజలు విద్యాసంస్థల తరలింపు నిర్ణయంతో నిరాశలో ఉన్నారన్నారు. విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేసేంత వరకు జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, తుకారం, గోపాల్, భీమ్లా, బాల్యనాయక్, కాల్యానాయక్, అనిల్‌నాయక్, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్‌ల సాధనకు కలిసికట్టుగా పోరాడుదాం..!

-- బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్


ధర్మ పోరాట దీక్షలో పాల్గొన్న నేతలు

**తాండూరు, నవంబరు 13, ప్రభాతవార్త :** బిసిలకు 42శాతం రిజర్వేషన్‌ల సాధనకు అన్ని పార్టీలు ఏకమై కలిసికట్టుగా పోరాడుదామని బిసిసంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. గురువారం బిసిజేఏసీ ఆద్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బిసిల ధర్మ పోరాట దీక్ష చేపట్టారు. బిసిసంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ ఆద్వర్యంలో చేపట్టిన దీక్షలో బిసినేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. బిసిరిజర్వేషన్‌లను అడ్డుకోవడం దుర్మార్గమని, బిసిలకు 42శాతం రిజర్వేషన్‌ల సాధనకు పార్టీలకు అతీతంగా పోరాటం చేద్దామని తెలిపారు. రిజర్వేషన్‌లు అమలు చేసే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే అని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటిపైకి తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ చూపాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. రిజర్వేషన్‌లను సాధించుకునేందుకు ఢిల్లీ దాకా వెళ్లి పోరాటం చేసేందుకు బిసిలు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసిసంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ షకూర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, మహిళా నాయకులు అనిత, మంజుల, నర్సమ్మ, విజయలక్ష్మి, శివలీల, వివిధ మండలాల అధ్యక్షులు చెన్నారం లక్ష్మణచారి, శ్రావణ్‌కుమార్, బసంత్‌కుమార్, మీడియా ఇంచార్జ్ బసవరాజ్, విద్యావంతుల వేదిక నాయకులు పర్యాద రామకృష్ణ, సెర్వోస్, యువతరం ఫౌండేషన్ నాయకులు అరుణ్‌రాజ్, శివ, వివిద సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

**షాబాద్, నవంబర్ 13, ప్రభాతవార్త:** బిసిలకు న్యాయపరంగా రావాల్సిన 42 శాతం రిజర్వేషన్ వచ్చే వరకు తమ పోరాటమాగదని బిసిరిజర్వేషన్ సాధన సమితి నాయకులు అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో బీసీలకు 42 రిజర్వేషన్ చేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారంతో 33వ రోజుకు చేరుకున్నాయి. కొమరబండ గ్రామ ప్రజలు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా బిసినాయకులు మాట్లాడుతూ.. తమకు చట్టపరంగా రావాల్సిన రిజర్వేషన్ల కోసం గత 33 రోజులుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



బిసిరిలే నిరాహార దీక్షలో పాల్గొన్న కొమరబండ గ్రామస్తులు

స్పందించి వెంటనే బిసిలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. బిసిలకు 42 రిజర్వేషన్లు అమలయ్యేంతవరకు తమ పోరాటమాగదన్నారు. రానున్న రోజుల్లో తమ పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసిరిజర్వేషన్ సాధన సమితి నాయకులు తమ్మలి రవీందర్, రాపోల్ నర్సింలు, ఒగ్గు రాజు, చెందిప్ప జంగయ్య, రాము, గౌరీశ్వర్, లింగం, కూర వెంకటయ్య, గోపాల్, వెంకటయ్య, రమేష్, బిక్షపతి, ధర్మభిక్షం, శేఖర్, తదితరులు ఉన్నారు.

**కొందుర్గు ప్రభాత వార్త:** 42 శాతం బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య రిటైర్డ్, ఐఏఎస్ బిసి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర చైర్మన్, చిరంజీవులు, బిసి, ఎస్సి ,ఎస్టి , జెఎసి రాష్ట్ర కన్వీనర్ , డాక్టర్ విశారదన్ మహారాజ్ బిసి పొలిటికల్ ఫ్రంట్ స్టేట్ ప్రెసిడెంట్ బాలరాజ్ గౌడ్ గార్ల పిలుపు మేరకు ఉమ్మడి కొందుర్గు మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణ లోని శివాజీ మహారాజ్ విగ్రహం ముందు ప్రెస్ మీట్ నిర్వహించి కామారెడ్డి42శాతం బిసి ఆక్రోష సభ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. బిసి, ఎస్సి ,ఎస్టి , జెఎసి డి.ఎస్.పి రాష్ట్ర నాయకులు బిక్షపతి మాట్లాడుతూ42 శాతం బిసి, రిజర్వేషన్లు అమలు చేయుటకు 9వ షెడ్యూల్లో చేర్చాలని మరియు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని బీసీలకు ఇచ్చిన హామీని 9వ షెడ్యూల్లో చేర్చి చట్ట సవరణ చేసి చట్టబద్ధత కల్పించాలనిడిమాండ్ చేశారు. ఈనెల15 న జరగబోయే బిసి, ఆక్రోశ సభలో బిసి, ఎస్సి ,ఎస్టి , ప్రజలు విద్యావంతులు మేధావులు వివిధ సామాజిక వేదికలలో పనిచేస్తున్న నాయకులు, విద్యార్థులు, మహిళలు, ప్రజాస్వామిక వాదులు, రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని 42 శాతం బిసి, రిజర్వేషన్లను విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి రిజర్వేషన్లసాధించు కోవాలని అన్నారు ఈ కార్యక్రమంలోబిసి, ఎస్సి ,ఎస్టి , జెఎసి మరియు డి.ఎస్.పిజిల్లా నాయకులు లాలయ్య ముదిరాజ్ ,మల్లేష్ కొందుర్గు మండల అధ్యక్షులు డప్పు రవీందర్, చౌద గ్గూడ మండల అధ్యక్షులు గిరిజన నాయకులు రఘు ముదిరాజ్, నవీన్, కృష్ణయ్య, నర్సింలు పాల్గొన్నారు